

గాయపడిన మహిళకు రూ.20 వేల సాయం



సాయం అందజేస్తున్న యువ శెట్టిబలిజ సంఘం

ప్రజాశక్తి-కొత్తపేట

గాయపడిన మహిళకు చికిత్స నిమిత్తం యువ శెట్టిబలిజ సంఘం సోమవారం అందజేసింది. పనసలదొడ్డి గ్రామానికి చెందిన చిట్టూరి సత్యవతి కొద్ది రోజులు క్రితం ప్రమాదవశాత్తు జారిపడింది. దీంతో ఆమె కాలు విరిగింది. ఆమె వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకుని, ఆమెకు వైద్య చికిత్స కోసం కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సంఘం వారు రూ20 వేలు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట యువ శెట్టి బలిజ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో వసతుల లేమి

- 140 మందికి ఒకటే టాయిలెట్
- భవనం మంజూరైనా పూర్తయ్యేది ఎప్పుడు?

ప్రజాశక్తి-రామచంద్రపురం

పాలిటెక్నిక్ విద్యపై రోజురోజుకు మక్కువ పెరగడంతో టెక్నికల్ విద్యకు ఇటీవల ఆదరణ పెరిగింది. దీంతో రామచంద్రపురం నియోజకవర్గంలో ఒక పాలిటెక్నిక్ కళాశాలను 2014లో మంజూరు చేశారు. ఈ కళాశాల మంజూరు తో ద్రాక్షారామం పరిసర ప్రాంతాల ప్రజలు ఎంతో సంతోషించారు. అయితే ద్రాక్షారామకు మంజూరైనా ఈ కళాశాలను ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేవని రామచంద్రపురం లోని ఎండోమెంట్స్ పాత భవనంలో దీనిని ఏర్పాటు చేశారు. కేవలం రెండు గదుల రేకుల షెడ్డు తో ఉన్న ఈ పాతబడిన షెడ్లలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 10 ఏళ్లుగా నడుస్తోంది. అప్పటినుంచి కనీస అవసరాలు వసతులు లేకుండా ఈ కళాశాల నడవటం విశేషం. డిప్లమో మెకానికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్ కోర్సులను ఇక్కడ అమలు చేస్తున్నారు. సుమారు 120 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కళాశాల మంజూరైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క రెగ్యులర్ పోస్ట్ కూడా మంజూరు కాకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు.

దీంతో పాటు ఇక్కడ 14 మంది ఉపాధ్యాయులు అవసరం ఉండగా కేవలం ఏడుగురు తోనే సరి పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ రేకుల షెడ్లలో చదువుకోవాలంటే విద్యార్థులకు ఒక సవాల్ గా పరిణమించింది. ఎండ వేడి మీద తట్టుకునేందుకు కూడా కనీసం అవసరమైన ఫ్యాన్లు కూడా లేకపోవడంతో గదుల్లో ఒకటి రెండు ఫ్యాన్లతో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇక ఇక్కడ గల 120 మంది విద్యార్థులకు ఒకటే టాయిలెట్ ఉంది. ఇక లేబరేటరీ సౌకర్యం కూడా ఈ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు లేకపోవడంతో విద్యార్థులను రెండు కిలోమీటర్ల దూరంలో గల బిఎస్ఎన్ కళాశాలలో అనుమతులు తీసుకుని ల్యాబ్ నిర్వహణ కొనసాగిస్తున్నారు.



పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను నిర్వహిస్తున్న రేకుల షెడ్డులో చదువుకుంటున్న విద్యార్థులు

దీంతోపాటుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు కార్యాలయ సిబ్బంది లేకపోవడం ఒకే ఒక్క వ్యక్తి పనిచేయడం కొసమెరుపు.

కేవలం ఒక సూపర్నెంట్తో ఇక్కడ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కార్యాలయంలో ఒక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఒక ఒఎస్, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, ఏడుగురు ల్యాబ్ అసిస్టెంట్లు మొత్తం 15 మంది పనిచేయాల్సి ఉండగా కేవలం ఒకే వ్యక్తితో కార్యాలయం నడపడం కష్టంగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ సముద్రాల రామారావు 'ప్రజాశక్తి'కి వివరించారు. కళాశాల మంజూరై పదేళ్లయినా ఎక్కడా రెగ్యులర్ పోస్టులు మంజూరు కాకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని అవస రమైన ఉపాధ్యాయులను, కార్యాలయ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, లేబరేటరీ ఏర్పాటు చేయాలని, మంచినీరు, టాయిలెట్ సౌకర్యం కల్పించాలని విద్యార్థులు ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు.



నాలుగేళ్లుగా పూర్తికాని రూ.8 కోట్లలో నిర్మిస్తున్న పాలిటెక్నిక్ కళాశాల భవనం ఇదే

నూతన భవనాన్ని పూర్తి చేయాలి



రామచంద్రపురంలో పదేళ్లగా నడుస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రామచంద్రపురం చోడవరం రోడ్డులో గల కిడ్స్ కాలేజీ వెనక ఐదు ఎకరాల స్థలంలో నూతన భవనానికి రూ.8కోట్లు మంజూరయ్యాయి. నాలుగేళ్లయినా ఈ భవనం పూర్తి కాలేదు. ఈ కళాశాలకు ఇప్పటికీ రెగ్యులర్ పోస్టులు లేవు. దీంతో తనతో సహా అందరూ డిప్యూటేషన్ పైనే పనిచేస్తు న్నారు. కళాశాలకు లేబరేటరీ లేదు. పక్కనే గల జూనియర్ కళాశాలకు తమ పాలిటెక్నిక్ కళాశాలకు కలిపి ఒకటే టాయిలెట్ ఉంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. నూతన భవనాన్ని పూర్తిచేసి, పర్మినెంట్ పోస్టులు మంజూరు చేయాలి. కార్యాలయ సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు.

-సముద్రాల రామారావు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్



120 మంది విద్యార్థులకు ఒకటే టాయిలెట్

మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

అక్రమ ఇటుక బట్టీల పైనా, మట్టి మాఫియాపైనా చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. జిల్లాలో ఇటుక బట్టీలను అనధికారికంగా ఏర్పాటు చేయడంతో పలు గ్రామాలు కాలుష్యం బారిన పడుతున్నాయని, అక్రమార్కులు లంక మట్టిని కొల్లగొట్టి ఇటుక బట్టీలు ఏర్పాటుచేసి సొమ్ము చేసుకుంటున్నారని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహిస్తున్నారని తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన సోమవారం ఒక ప్రకటన విడు దల చేశారు. ప్రధానంగా మామిడి కుదురు మండలంలోని అప్పనపల్లి, పెదపట్నం లంక, బి.దొడ్డ వరం, నగరం, పెదపట్నం, పి.గన్నవరం మండలం ఎల్.గన్నవరం, డిఎస్ పాలెం, యర్రంశెట్టివారి పాలెం, పశ్చిమ గోదావరి జిల్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లా సరిహద్దు ప్రాంతాల్లోను, అయినవిల్లి లంక, ఆలమూరు మండలం చొప్పెళ్ళ, జొన్నాడ నదీ తీర ప్రాంతాల్లో అనధికార ఇటుక బట్టీలు ఏర్పాటుచేసి లంక మట్టిని కొల్లగొట్టి అక్రమార్కులు వ్యాపారం చేస్తూ రూ.కోట్లు గడిస్తున్నారని అన్నారు. ప్రధాన రహదారుల చెంతనే ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని అన్నారు. సంబంధిత అధికారు పట్టించుకోకపో వడం పలు అనుమా నాలకు తావు ఇస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ భూములు, లంక గ్రామాల్లోని జిరాయితీ భూముల్లో లంక మట్టిని అనుమతి లేకుండా రాత్రి సమయంలోను, ప్రభుత్వ సెలవు దినాల్లోను తవ్వి ఇటుక బట్టీల వారికి అమ్ముకుని స్థానిక మట్టి మాఫి యా సొమ్ము చేసుకుంటున్నారు. మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పలువురు నాయకులకు అభినందన

ప్రజాశక్తి-అమలాపురం



మంత్రి విశ్వరూప్ ను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

అమలాపురం పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావును ఎంఎల్‌సి కుడిపూడి సూర్య నారాయణరావు సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ విజయావకాశాలపై రాపాకతో కుడుపూడి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, ముంగర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అమలాపురం నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ ను ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఆయనని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నానిరాజు, అమలాపురం పురపాలక సంఘ కోఆప్షన్ సభ్యులు వంకాయల కాశీ, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి నూలు రమేష్, వైసిపి నాయకులు సింగంశెట్టి నగేష్, సింగంశెట్టి కుమార్, నూలు కృష్ణ, కంచర్ల అయ్యప్ప, వంకాయల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మండల టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండల టిడిపి మండల నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా కార్యకర్తలు అనుసరించవలసిన విధానాలను వివరించారు. అదే విధంగా టిడిపి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ గెలుపు కోసం కష్టిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తీర్మానించారు. జెడ్‌పిటిసి మాజీ సభ్యులు మేడిశెట్టి రవికుమార్, పార్టీ నాయకులు గణేష్ చౌదరి, పలువురు మాజీ సర్పంచులు, మండల పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమలాపురం అసెంబ్లీ టిక్కెట్ జనసేనకు కేటాయించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అమలాపురం అసెంబీ టిక్కెట్ పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయించాలని జనసేన పార్టీ వీర మహిళలు సోమవారం ఆందోళన చేపట్టారు. ఉప్పలగుప్తం, గొల్లవిల్లి గ్రామలలో ఎంపిటిసి సభ్యురాలు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ ఆధ్వర్యంలో వీర మహిళలు కంచాలు మోగిస్తూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 2019 నుంచి వ్యయప్రయాసాలకోర్చి ప్రజా సమస్యల పట్ల ఉద్యమాలు చేస్తూ పార్టీని బలోపేతం చేసిన అభ్యర్థికే జనసేన టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో భీమనపల్లి ఎంపిటిసి నాగులపల్లి శేష వేణి, పంచాయతీ వార్డు సభ్యురాలు పెయ్యల మంగ, వీర మహిళలు సుందరనీడి రాణి, గొలకోటి వరలక్ష్మి,గొల్ల కమల, సుందరనీడి రాణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతన బకాయిలు చెల్లించాలి

అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో అంగన్‌వాడీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీ రాణి ని కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలు కోర్కెలు ప్రకటన విడుదల చేస్తూ 2023 డిసెంబర్ 12వ తేదీ నుంచి అంగన్‌వాల సమ్మె ప్రారంభించారని 2024 జనవరి 22వ తేదీన ముగించారని అప్పటి నుండి రెండు నెలలు అవుతున్న అంగన్‌వాడీలకి వేతనాలు చెల్లించకపోవడం దారుణమని కృష్ణవేణి అన్నారు. ఒకవైపు వేతనాలు రాక మరొకవైపు మెనూ చార్జీలు బిల్లులు కూడా రావడంలేదని అంగన్‌వాడీలు ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని తక్షణం వేతనాలు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. వేతనాలు రాక ఇబ్బంది పడుతున్న అంగన్‌వాడీ వర్కర్లపై మూల్గే నక్క పై తాటికాయ పడిన చందాన పోషణ పక్వాడ పేరుతో అధికారులు రూ.వందలు ఖర్చు పెట్టించుకున్నారని అన్నారు. సెల్ ఫోన్ పనిచేయకపోయినా రోజుకి 50 ఫొటోలు అప్లోడ్ చేయవలసి వస్తుందన్నారు8. ఫోన్లు పనిచేయట్లేదు అని చెప్పినా అధికారులు సొంత ఫోన్లు కొనుగోలు చేసి వర్క్ చేయాలని అంగన్‌వాడీలను వేధింపులు గురి చేస్తున్నారని అన్నారు. పని చేసే సెల్ ఫోన్లు ఇచ్చేంత వరకు ఆన్లైన్ వర్క్ ఆపాలని ఆమె డిమాండ్ చేశారు.




వినతిపత్రం అందజేస్తున్న కె.కృష్ణవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు

అనేక మంది హెల్పర్లకి వర్కర్లకి గత సంవత్సరంలో వేతనం వాళ్ళ అకౌంట్లో జమ కాలేదన్నారు. దీనిపై అనేకసార్లు అధికారులు దష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని వెంటనే పెండింగ్ లో ఉన్న ఆగిపోయిన వర్కర్లు హెల్పర్లు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో ఖాళీలు భర్తీ చేయాలని హెల్పర్లకి వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బండి వెంకటలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు కె.విజయలక్ష్మి తదితరులు సూపరింటెండెంట్ రమణకి వినతిపత్రం అందజేశారు.

బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్న వైసిపి

ప్రజాశక్తి-మండపేట



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

మండపేటలో కొంతమంది వైసిపి నాయకులు టిడిపిలోఎవరైనా చేరుతుంటే బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. అటువంటి వారికి బుద్ధి చెప్పి తీరతానన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబుతో కలిసి ఆయన మాట్లాడారు. తప్పుడు రాజకీయాలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. తన జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా చిలకలూరిపేటలో జన ప్రభంజనం చూశానని అన్నారు. ఇది జగన్ ప్రభుత్వంపై వున్న వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. హైవే పై 13 కిలో మీటర్ల మేరా ట్రాఫిక్ స్తంభించిందన్నారు. లక్షలాది మంది ప్రజలు సభకు రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈసారి కూటమి విజయంపై ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి నేతలు కొవ్వాడ అప్పన్నబాబు, బండిగోవిందు, తదితరులు పాల్గొన్నారు.

పొత్తు ధర్మానికి వ్యతిరేకం కాదు: లీలా కృష్ణ

ప్రజాశక్తి-మండపేట

పొత్తు ధర్మానికి తాము వ్యతిరేకము కాదని జనసేన నాయకుడు లీలా కృష్ణ అన్నారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. ఆ సమస్యలను పరిష్కారానికి కాగిత రూపంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసకెళతానన్నారు. తనకు సరైన ప్రాతినిధ్యం ఇస్తేనే పార్టీ బరువు బాధ్యతలను మోయగలనన్నారు. నియోజవర్గంలో పార్టీ నడపటం అంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని అని అన్నారు. భవిష్యత్తులో అధికారం వచ్చిన తరువాత పరిస్థితులు మరో విధంగా ఉంటాయన్నారు. ఈనేపథ్యంలో అధినేత పవన్ కళ్యాణ్ నుంచి వచ్చిన హామీ తరువాత జనసేన శ్రేణుల సమాలోచనతో ముందుకు వెళ్తామన్నారు.




వెంకన్న నాయుడును సత్కరిస్తున్న బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం

ప్రజాశక్తి-అమలాపురం

క్రీడాకారులకి తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తానని కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్ననాయుడు అన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో డిస్పేనరి కమిటీ చైర్మన్‌గా ఆయన ఎంపికయ్యారు. సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి రమేష్ నుంచి నాయడు ఉత్తర్యులను అందుకున్నారు. ఈసందర్భంగా హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ నందు సోమవారం కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నగభేరి కృష్ణమూర్తి అధ్యక్షతన అభినందన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వెంకన్న నాయుడు పాల్గొన్నారు. బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సమక్షంలో ఆయనను సత్కరించారు. నాయుడు మాట్లాడుతూ అసోసియేషన్ లో ఈ బాధ్యతని సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. యువతను క్రీడలు పట్ల ఆసక్తి చూపడానికి తగిన విధంగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి చంద్రశేఖర్, యాళ్ల బాబి, అరిగెల నాగబాబు కుంపట్ల గోపి,రాంబాబు, పొనకల దుర్గాప్రసాద్, ముత్తా బత్తుల వెంకటరమణ, కట్టా బుజ్జి తదితరులు పాల్గొన్నారని కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు.




పది పరీక్షలు ప్రారంభం

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

ముమ్మిడివరం జిల్లాలో టెన్త్ పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 112 పరీక్షా కేంద్రాలకు సంబంధించి 21,113 మంది విద్యార్థులకు 20 666 మంది హాజరైనట్లు డిఇఒ ఎం.కమల కుమారి తెలిపారు. ఈ పరీక్షకు 447 మంది గైర్హాజరు కావడంతో 97.72 శాతం విద్యార్థులు పరీక్ష రాసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కానీ మాస్ కాపీయింగ్ గాని జరగలేదని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలను డిఇఒ 6 చోట్ల, డిప్యూటీ డిఇఒ 7 చోట్ల, ఎసి 5 చోట్ల మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ 27 చోట్ల తనిఖీలు చేశారన్నారు. అలాగే ముమ్మిడివరం మండలంలో 5 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరిగాయన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అనాతవరం ప్రభుత్వ పాటశాల, ముమ్మిడివరం జెడ్పీ బాలుర పాటశాల గురుకుల పాటశాలలోని పరీక్షా కేంద్రాలలో తనిఖీలు చేశారన్నారు. **అంబాజీపేట** టెన్త్ పరీక్షలకు అంబాజీపేట మండల పరిధిలో 239 బాలురకు గాను మొదటి రోజున సోమవారం 238 మంది పరీక్షకు రాశారని ఒక బాలుడు గైహజరైనారని ఎంఇఒ-1 కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ- 2 మోకా ప్రకాష్ తెలిపారు. 251 బాలికలకు గాను 249 మంది పరీక్షలు రాశారని ఇద్దరు బాలికలు గైహాజరైయ్యారన్నారు. పకడ్బందీ గా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. **మండపేట** పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భాష్యం, బాలికోన్నత పాఠశాల, సెంటెన్స్, మండలంలోని తాపేశ్వరంలోని శ్రీ చైతన్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ద్వారపూడి, ఏడిద గ్రామాల్లో ఉన్న బాలిక, జెడ్పి ఉన్నత పాఠశాల సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఈ ఏడాది మండపేట పట్టణ, మండలానికి సంబంధించి మొత్తం 1800 మంది పరీక్షలకు హాజరవుతుండగా వీరిలో బాలురు 939 బాలికలు 861 మంది ఉన్నారన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 1101, ప్రైవేటు పాఠశాల నుంచి 789 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు 1915 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 1889 విద్యార్థులు హాజరయ్యారు. 26 మంది విద్యార్థులు ఈ పరీక్షకు గైరహాజరైనట్లు ఎంఈఓ నాయుడు రామచంద్రరావు తెలిపారు. **మామిడికుదురు** మామిడికుదురు మండలంలో 6పరీక్ష కేంద్రాల్లో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైనాయి 561మంది బాలురుకి 543మంది బాలురు పరీక్షలు రాసారు. 18 మంది పరీక్షలకు హాజరు కాలేదు. 539మంది బాలికలకు గాను 525మంది బాలికలు పరీక్షలు రాసారు 14మంది బాలికలు పరీక్షలకు హాజరు కాలేదు. మొత్తం 32 మంది పరీక్షలకు హాజరు కాలేదని మండల విద్యాశాఖధికారి లక్ష్మీ నారాయణ తెలిపారు. **రామచంద్రపురం** మండలంలో పదవ తరగతి పరీక్షలకు తొమ్మిది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎంఇఒ మనుపుడి శ్రీనివాస్ తెలిపారు. మొత్తం 1702 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా వారిలో 1651 మంది హాజరయ్యారన్నారు. కె.గంగవరం మండలంలోని నాలుగు కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు నిర్వహించారని మండల విద్యాశాఖ అధికారి ఎ.నాగరాజు తెలిపారు. పామర్రు జెడ్‌పి హై స్కూల్లో 168 మంది విద్యార్థులకు 160 మంది, కోటిపల్లి జెడ్‌పి హైస్కూల్ లో 86 మందికి 83 మంది, దంగేరు జెడ్‌పి స్కూల్లో 140 మందికి 135 మంది, కె.గంగవరం జెడ్‌పి హైస్కూల్లో 79 మంది విద్యార్థులు ఉండగా 76 మంది పరీక్షలకు హాజర య్యారన్నారు. **ఐ.పోలవరం** టెన్త్ పబ్లిక్ పరీక్షలు ఐ.పోలవరం మండలంలో 4 కేంద్రాల్లో విద్యాశాఖ నిర్వహించింది. మొత్తం విద్యార్థులు 705 మంది కాగా,702 మంది హాజరయ్యారని, ముగ్గురు హాజరుకాలేదని ఎంఇఒ ఎన్.కొండారెడ్డి తెలిపారు. మండలంలో జెడ్‌పి హైస్కూల్ ఎ సెక్షన్‌లో 163 మంది, బి. సెక్షన్‌లో 149మంది, జెడ్‌పి హైస్కూల్ మురమళ్లలో 241మంది, శ్రీ సాయి హైస్కూల్ మురమళ్లలో 152 మంది విద్యార్థు లు హాజరయ్యారని అన్నారు. **ఆత్రేయపురం** మండలంలోని ర్యాలీ ఆత్రేయపురం పేరవరం సెంటర్లలో 558 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 544 హాజరయ్యారు. 14 హాజరు కాలేదని మండల విద్యాశాఖ అధికారి పి.వరప్రసాదరావు తెలిపారు. **కపిలేశ్వరపురం** మండలంలోని టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా అంగర జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్ష కేంద్రం ఎ, బి సెంటర్లలో మొత్తం 334 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 331 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అలాగే కపిలేశ్వరపురం పరీక్ష కేంద్రంలో 126 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 125 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిఒలు తెలిపారు. పరీక్ష కేంద్రాలను రామచంద్రాపురం డివైఇఒ ఎస్.నరసింహ ఫణేంద్ర, ఎంఇఒ కె.తాతారావు తదితర తనిఖీ బృందాలతో తనిఖీ నిర్వహించారు. **ఉప్పలగుప్తం** మండలంలో టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 617 మంది విద్యార్థులకుగాను 606 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 11 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. గొల్లవిల్లి, భీమనపల్లి, చల్లపల్లి,ఎన్. కొత్తపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను నిర్వహించారు. **కాట్రేనికోన :** మండలం వ్యాప్తంగా కాట్రేనికోన జెడ్‌పి హైస్కూల్ , చెయ్యేరు జెడ్‌పి హైస్కూల్ , కందికుప్ప జెడ్‌పి హై స్కూల్ నందు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు కేంద్రాల్లో మొత్తం 545 మంది విద్యార్థులకు 535 మంది పరీక్షలకు హాజరవ్వగా 10 మంది గైర్హాజరైనట్లు మండల విద్యా శాఖ అధికారి తెలిపారు..



మండపేట ప్రభుత్వ పాఠశాల్లో పరీక్షకు హాజరైన టెన్త్ విద్యార్థులు

కూలింగ్ వాటర్ అందజేత

అంబాజీపేట వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో పుల్లేటికుర్రు కేంద్రంలో టెన్త్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు రూరల్ డెవలప్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కూలింగ్ వాటర్ అందించారు. పరీక్షలు పూర్తి అయ్యేవరకూ ప్రతి రోజూ కూలింగ్ వాటర్ అందించడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ సురేష్ కుమార్ తెలిపారు. ట్రస్ట్ సభ్యులు సుధాకర్, శ్రీను, స్కూల్ మాస్టర్ రమణ, చిరంజీవి,వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



పుల్లేటికుర్రులో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కూలింగ్ వాటర్

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - గండేపల్లి, రాజానగరం

ఆస్పత్రికి వెళ్ళి తిరిగి వస్తుండగా జరిగిన సోమవారం రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. ఈ ప్రమాదానికి సంబంధించి స్థానికుల తెలిపిన వివరాలు...మండలంలోని ఎన్‌టి రాజాపురానికి చెందిన పిల్లి దుర్గారావు ఆయన భార్య లోవకుమారి రాజమహేంద్రవరం నగరానికి ఆసుపత్రి పనిపై బైకుపై వెళ్లారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రాజానగరం ఐఎస్‌టిఎస్ కళాశాల వద్ద బైకును ట్రాలీ లారీ ఢీకొనడంతో లోవకుమారి (38) అక్కడికక్కడే మృతి చెందింది. భర్త గాయాలపాలయ్యారు. ఆమెకు ఇద్దరు కుమారులుఉన్నారు. సంఘటనా స్థలం వద్ద భార్య మృతదేహంపై భర్త పడి విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఈ విషయం తెలిసిన వెంటనే మృతురాలు కుమారులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. జడ్‌పిటిసి సభ్యులు పరిమి వెంకటలక్ష్మీ మంగతాయారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

230 బైండోవర్ కేసుల నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని 17 గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా 230 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ సోమవారం తెలిపారు. బైండోవర్ కేసులు నమోదుచేసిన వారిని తహశీల్దార్ కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎస్ఐ తెలిపారు

పేకాడుతున్న 8 మంది అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం ఎస్ఐ రామకష్ణ ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై సిబ్బందితో కలిసి సోమవారం దాడులు నిర్వహించారు. గ్రామ శివారులో పేకాట స్థావరం దాడిచేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3700 నగదును, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎన్ఎన్ పట్నం గ్రామానికి చెందిన వైసిపికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. సోమవారం టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరపుల సత్యప్రభ ఎన్ఎన్ పట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన,.బిజెపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, కావున ఓటర్లు తమ విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, ఎంపిపి గటిమల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపిపిలుభాస్కర్ బాబు, పైల సాంబశివరావు, స్థానిక నాయకులు అప్పలనాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు అల్లం బాబు, నాగం రాము పాల్గొన్నారు.

సీతారాంపురంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని పార్టీ నాయకులు కోరంగి పంచాయతీ సీతారాంపురంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి ఆధ్వర్యంలో సీతారాంపురం, గొల్లల వీధి, కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, నడింపల్లి వినోద్, కొప్పిశెట్టి చంటి, గంజా సూరిబాబు, కృష్ణవేణి, సోమరాజు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలోని దోమడ గ్రామంలో సోమవారం వైసిపి అనపర్తి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మికి మహిళలు పెద్ద ఎత్తున హారతు లిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే జగన్ లక్ష్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తన భర్త సత్తి సూర్యనారాయణరెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. మరోసారి వైసిపికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సువిధా, సి విజిల్, ఎమ్‌సిసి, ఎమ్‌సిఎంసి, వీడియో రికార్డింగ్ మోనటరింగ్ విభాగం, మీడియా పాయింట్ తదితర విభాగాలను ఎస్‌పి పి.జగదీష్‌తో కలెక్టర్ మాధవీలత కలిసి పరిశీలించారు. అనంతరము కలెక్టరేట్ లో ఎన్నికల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయడంలో భాగంగా వివిధ రకాల విధులను నిర్వర్తించే వారూ అందచేసే నివేదికలు ఎప్పటికప్పుడు ఈ సిఐ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ లో సి విజిల్ ద్వారా వచ్చె ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కచ్చితంగా 100 నిమిషాల్లో ప్రతిస్పందన ఉండాలని, నివేదికలు పంపించాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఆలస్యతానికి తావు ఇవ్వరదన్నారు. నామినేషన్లు దాఖలు, రాజకీయా పార్టీల సమావేశాలకు అనుమతులు తదితర అంశాలపై రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించడం, సందేహాలు నివృత్తి చేసేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. మాస్టర్ ట్రయినర్ ఇతర సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, ఆన్లైన్‌లో ఏ ఏ నివేదికలు పంపడం పై అవగాహన కల్పించడం జరుగుతోందనీ అధికారులు కలెక్టర్ కి వివారించారు. టివిల్లో, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై, వివిధ పత్రికల్లో వచ్చే కథనాలు పై ప్రత్యేక నిఘా పెట్టి, ఎమ్‌సిసి ఉల్లంఘనలకు పాల్పడే వారికి నోటీసులు ఇవ్వటం, వాటికి చెందిన సమాచారాన్ని ఎన్నికల కమిషన్ కి పంపడం జరగాలన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం అవసరం

ప్రజాశక్తి - కాకినాడ


సమావేశంలో చర్చిస్తున్న లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం భారతదేశ పౌరులకు అవసరమని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక అభిప్రాయపడింది. సోమవారం స్థానిక సుందరయ్య భవన్లో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక సమావేశం కన్వీనర్ అయితాబత్తుల రామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘాలు, మైనార్టీ సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు హాజరై మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చడానికే అధికారంలోకి వచ్చామని బిజెపి మంత్రులు మాట్లాడుతున్నారని, కానీ నరేంద్ర మోడీ రాజ్యాంగం చాలా గొప్పదని మాట్లాడుతున్నారని అన్నారు. ఈ రకమైన ద్వంద్వ వైఖరితో ప్రజలను మోసగిస్తూ మెజారిటీ హిందువుల ఓట్లను కొల్లగొట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తరతరాలుగా భారతదేశంలో నివసిస్తూ స్వాతంత్ర పోరాటంలో దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ముస్లింలను, మైనార్టీలను ఈ దేశం నుంచి వెళ్లగొట్టాలని రహస్య జెండాతో బిజెపి పనిచేస్తుందని దుయ్యబట్టారు. సిఎఎ ద్వారా ప్రజల మధ్య విభజన తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శంచారు. ఇలాంటి బీజేపీకి ఆంధ్ర రాష్ట్రంలోని మూడు ప్రధానమైన రాజకీయ పార్టీలు వత్తాసు పలుకుతూ బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. బిజెపిని మరోసారి అధికారంలోకి రాకుండా చేయాల్సిన అవసరం మొత్తం భారత ప్రజానీకానికి ఉందని అన్నారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాజ్యాంగ రక్షణ కోసం పనిచేస్తుందని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిలుస్తుందని తెలిపారు. అందుకోసం రాబోయే కాలంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక రూపాల్లో కార్యక్రమాలు చేపట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ, ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు, సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్, ఆర్‌పిఐ నాయకులు పిట్టా వరప్రసాద్, ఆమ్‌ఆద్మీ కన్వీనర్ నరాల శివ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు కంచపు సత్తిరాజు, రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ నాయకులు కాశి బాలయ్య, సమాచార హక్కు కార్యకర్త పప్పు దుర్గారమేష్, ఐఎఫ్‌టియు నాయకులు జె.వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కెఎస్ శ్రీనివాస్, ఐలు నాయకులు సిహెచ్.అజయ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు సురేష్, మానవ హక్కుల వేదిక కార్యదర్శి పోలాబత్తుల శ్రీనివాసరావు, సైపుల్ల, నజీరుద్దీన్, రచయిత గదుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో డిఆర్ఒ సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ


సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ తిప్పేనాయక్

జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు రాజకీయ నాయకుల ప్రచారాలకు ఉపయోగించే కరపత్రాలు, గోడ పత్రికలను ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ముద్రించాలని డిఆర్ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో డిపిఆర్ఒ డి.నాగార్జునతో కలిసి జిల్లాలోని వివిధ ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు రానున్న మే నెల 13న ఎన్నిక జరగనుందన్నారు. భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు ఉపయోగించే కరపత్రాలు, గోడ పత్రికలు ఇతర ప్రచార పత్రాలను ముద్రించాలన్నారు. గోడ పత్రికలు, కరపత్రికలకు సంబంధించిన సైజ్, ధర, కాపీల సంఖ్య వంటి అంశాల్లో తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు. వివిధ ప్రింటింగ్ ప్రెస్‌లలో ముద్రించిన వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచార పత్రాలను ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ ప్రెస్‌లకు సంబంధించిన ప్రతినిధులు కెవి.జానకిరామ్, సిహెచ్.కిరణ్‌కుమార్, పి.రాజేష్, జి.శ్రీను, జె.రామకృష్ణ పాల్గొన్నారు.

కొంగోడులో టిడిపి, జనసేన ప్రచారం


ప్రచారంలో నానాజీ, పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి - కరప

ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సోమవారం మండలంలోని కొంగోడు గ్రామంలో వారు పర్యటించి ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. వైసిపి వాళ్లు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. సంక్షేమానికి మేము దూరం కాదని, అర్హులైన వారందరికీ ప్రతి పథకాన్ని అమలు చేయాలన్నదే తమ డిమాండ్ అని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని బలపరిచి గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాసరావు, జనసేన నాయకులు వనుం నారాయణ రావు, కోటగిరి మహేంద్రబాబు, చుండ్రు వెంకన్న రాయ్‌చౌదరి, మామిడాల వెంకటేష్, ఆట్ల గోవిందరాజు, పంపన కన్నారావు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టండి: కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతున్నందున పన్ను వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఆదేశించారు. సోమవారం స్మార్ట్‌సిటీ కార్యాలయంలో పన్నుల వసూళ్ళపై అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.45 కోట్లు డిమాండ్‌కు గాను ఇప్పటికే రూ.36 కోట్లు వసూళ్ళు అయ్యిందన్నారు. మిగిలిన 9 కోట్లను మార్చి నెలాఖరునాటికి వసూళ్ళు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పన్ను వసూళ్ళలో నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించి నూరుశాతం వసూళ్ళు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తిపన్నులతోపాటు ఖాళీస్థలాలు, కుళాయిపన్నుల వసూళ్ళపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పాతబకాయిలకు సంబంధించి వడ్డీరాయితీ ఉన్నందున పన్ను బకాయిదారులకు వివరించి వాటిపై కూడా దృష్టి పెట్టాలన్నారు. అదే సమయంలో ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు. ప్రజలు చెల్లించే పన్నులతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో మీడియా బాధ్యత కీలకం

ప్రజాశక్తి-అమలాపురం

పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు - నిర్వహణ లో మీడియా బాధ్యత కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు మీడియా ధ్రువీకరణ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులకు సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణ తీరు పాత్రికేయుల పాత్ర అంశంపై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికే యులతో అవగాహన కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వ ర్యంలో ఎంసిఎంసి కమిటీ కన్వీనర్ డిపిఆర్ఒ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర కీలకమైనదన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే దిశగా ప్రసార మాధ్యమాల ద్వారా ఓ టర్లను చైతన్య పరచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కు సంబంధించిన సమాచారాన్ని మీడియా కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందన్నారు ఎన్ని కల వార్తల సేకరణ నిమిత్తం మీడియా ప్రతినిధులకు పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియల కు సంబంధించి ఎన్నికల కమిషన్ చే పాసులు జారీ చేస్తామన్నారు ఎన్నికల వార్తలు వాస్తవికతను ప్రతిబింబించేలా మాత్రమే రాయాలని, పెయిడ్ న్యూస్ అసత్య వార్తలు ప్రచురిస్తే ఎన్నికల సంఘం తీసుకుని చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుంద న్నారు ఎన్నికలకు సంబంధించి మీడియా ద్వారా ప్రసారం చేసే ప్రకటనలకు ముందుగా ఎంసిఎంసి అనుమతులతో ధ్రువపత్రాలు తప్పని సరిగా పొందాలన్నారు. బాధ్యతా రహితంగా సామాజిక మాధ్యమాల్లో అసత్య వార్తలను పోస్ట్ చేస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సిబ్బంది, అధికారులతో సమానంగా మీడియా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి పాత్రికే యులు వాస్తవమైన సమాచారంతో కూడిన రిపోర్టింగ్ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఉల్లంఘనలపై వార్తలు రాసి అభ్యర్థులకు, ప్రజలకు అవగాహన కలిగించడానికి మీడియా కషి చేయాలని స్పష్టం చేశారు. ఎంసి ఎంసి కన్వీనర్ డిఐపిఆర్ఓ కె లక్ష్మీనారాయణ పెయిడ్ న్యూస్ మీడియా సర్టిఫికేష న్ మానిటరింగ్ అంశాలపై పాత్రికేయులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా అవగాహన కల్పించారు. . ఎన్నికల మార్గ దర్శకాలు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై తీసుకునే చర్యలను ఆయన మీడియాకు వివరించారు.ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యతపై స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు ప్రసార మాధ్యమాల ద్వారా తీసుకోవాలన్నారు. జిల్లా గ్రామ వార్డు సచి వాలయ నోడల్ అధికారి కె. భీమేశ్వ రరావు పాత్రికేయులు అనుసరించాల్సిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని గూర్చి వివరించారు. డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు పరిష్కారం మీడియా పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ పార్లమెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎం.ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నా రు.

పట్టణంలో 'గడప..గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం 28 వ వార్డు చింతపల్లి సూరన్న నగర్ లో సోమవారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ అమలు చేసిన పథకాల గురించి ప్రజలకు సూర్యప్రకాష్ వివరించారు. రాబోతున్న ఎన్నికల్లో వైసిపి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ చైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి శ్రీధర్, వైస్ చైర్ పర్సన్ చింతపల్లి నాగేశ్వరరావు, వార్డు నాయకులు వీరన్న శెట్టి , కుడుపూడి భీమ శంకర్ , దంగేటి సూరిబాబు, కుడిపూడి రామకృష్ణ, యనమదల మల్లి తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సూర్య ప్రకాష్

నూకాంబిక అమ్మవారి జాతరపై సమీక్ష

ప్రజాశక్తి-ఆలమూరు


సమీక్ష నిర్వహిస్తున్న ఆర్‌డిఒ సత్యనారాయణ

ఆలమూరు తహశీల్దార్ కార్యాలయంలో చింతలూరు నూకంబిక అమ్మవారి ఉత్సవాలపై కొత్తపేట ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ పలు శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ కో-ఆర్డినేషన్ చైర్మన్ జివివి.సత్యనారాయణ అధ్యక్షతన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, రామచంద్రపురం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 7న జాతర, 8న తీర్థం, 9న ఉగాది నుంచి నెల రోజులు పాటు జరిగే అమ్మవారి ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్‌డిఒ అన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ, పారిశుధ్యం, శాంతి భద్రతలు, మంచినీరు, అగ్నిమాపక శాఖలతో చర్చించి సలహాలు ఇచ్చారు. యాత్రికులకు అందించే ఏర్పాటు సౌకర్యాలపై చర్చించారు. కార్యక్రమంలో డిఎల్‌డిఒ రాజేశ్వరరావు, తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపిడిఒ మేరీ రోజ్, సిఐ రామ్ కుమార్, ఎస్ఐ శ్రీను నాయక్. ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. శివరామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ భాస్కర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా అంబేద్కర్ కాలనీ రోడ్డు

ప్రజాశక్తి-మండపేట


ధ్వంసమైన అంబేద్కర్ నగర్ కాలనీ రోడ్డుల

ఏడిద గ్రామంలోని అంబేద్కర్ నగర్ లోని కాలనీ రోడ్డు దిగిపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు దిగిపోవడంతో డ్రయిన్ మూసుకు పోయింది. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం అంతటా అభివద్ధి పనులు జరుగుతున్న ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడం ఆంతర్యం ఏమిటని ఇది నిర్లక్ష్యమా లేక నిధులు లేమా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డుకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.


సమాజంలో మాట్లాడుతున్న ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

ఎపికి ప్రత్యేక హోదా అమలు చేయని బిజెపి

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్రంలో బిజెపి ఎపికి ప్రత్యేక హోదా అమలు చేయలేదని, పోలవరం పూర్తి చేయలేదని, రాజధాని నిర్మాణానికి సహాయం చేయలేదని పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలను ఏమీ అమలు చేయలేదని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ విమర్శించారు. సోమవారం పట్టణంలోనీ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎపికి కేంద్రంలోని బిజెపి తీరని ద్రోహం చేసిందని అన్నారు. ఎపిలో మోడీ కూటమిని ఓడిస్తే నే రాష్ట్రానికి ఆత్మ గౌరవం, అభివృద్ధి వుంటుందన్నారు మోడీ కూటమిలో రహస్య మిత్రుడు జగన్ మోహన్ రెడ్డి అయితే బహిరంగ మిత్రులు చంద్ర బాబు, పవన్ కళ్యాణ్‌లని అన్నారు. అయినప్పటికీ మోడీతో కూటమి కోసం జగన్, చంద్ర బాబు , పవన్ కళ్యాణ్ పొత్తులకు పాకులాడటం సిగ్గు చేటని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కీలక భూమిక పోషిస్తుంది అని అన్నారు. సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాసరావు, ముషిణి రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శిలు అయితాబత్తుల సుభాషిణి, మాచవరపు శ్రీమన్నారాయణ. పిసిసి అధికార ప్రతినిధి గెడ్డం సురేష్ బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులతో విప్పర్తి ఆత్మీయ కలయక

ప్రజాశక్తి -మామిడికుదురు

లూటుకుర్రు, బాడిలంక ప్రాంతాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులను పి గన్నవరం వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించుకున్నారు వారిని తమ విజయానికి సహరించాలని కోరారు. ఆయన వెంట జక్కంపూడి తాతాజీ, తొరం భాస్కర్ రావు, కొనుకు నాగరాజు, నెల్లి దుర్గా ప్రసాద్, చింతా రామకృష్ణ, కొమ్ముల రాము తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

గవర్నర్ తమిళసై రాజీనామా

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు తన రాజీనామా లేఖను పంపించారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజీనామా చేయడం చర్చానీయాంశంగా మారింది.

ముగిసిన ఎన్ఎస్ఎస్ క్యాంపు

ప్రజాశక్తి - యానాం

యానాంలోని డాక్టర్ ఎస్ఆర్‌కె.ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వారం రోజుల పాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగిసింది. చివరి రోజున వలంటీర్లకు, విద్యార్థులకు యోగా, ధ్యానంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ముగింపు సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి, డాక్టర్ శాంతి కుమార్, ఎన్ఎస్ఎస్ రీజనల్ కో-ఆర్డినేటర్ సిహెచ్.కృష్ణ సుధాకర్, కళాశాల హెచ్ఒడిలు, ఫ్యాకల్టీలు పాల్గొన్నారు. ఈ సభలో వలంటీర్లకు సర్టిఫికెట్లను అతిథులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ పిఒలు డాక్టర్ సిహెచ్.నరేష్, ఎస్.శ్రీనివాస్ పర్యవేక్షించారు.

10వ తరగతి పరీక్షకు 617 మంది హాజరు

ప్రజాశక్తి - యానాం

10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. యానం నియోజకవర్గంలో మొత్తం 620 మంది విద్యార్థులు పరీక్షలకు కావాల్సివుండగా 617 మంది హాజరయ్యారు. యానంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గవర్నమెంట్ హైస్కూల్ మెట్టకూరులో మొత్తం విద్యార్థులు 190 మందికి 188 మంది విద్యార్థులు పరీక్షకు హజరయ్యారు. ఎంజిజి బాయ్స్ హైస్కూల్లో 220 మంది పరీక్షకు హాజరయ్యారు. ఎస్‌కెఎస్‌పివిఆర్ఎన్ గవర్నమెంట్ హైస్కూల్ కనకాలపేటలో 210 మందికి 209 మంది విద్యార్థులు పరీక్షకు హజరయ్యారని ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ తెలిపారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పై మురుగన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం


కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

మండలంలోని తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 30,92,530 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. 95 రోజులకు సంబంధించిన హుండీలను మరిడమ్మ దేవస్థానం ఎసి సిహెచ్.రామమోహన్‌రావు, దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయబాబునాయుడు, కాకినాడ సంత చెరువు కనకదుర్గ దేవస్థానం ఇఒ జోకా సత్యనారాయణల సమక్షంలో హుండీలను తెరిసి ఆదాయాన్ని లెక్కించారు. హుండీల ద్వారా రూ.25,72,940, అన్నదాన హుండీల ద్వారా రూ 5,19,560 ఆదాయం సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, కర్మకర్తలు కుంచె వెంకన్న, అడబాల జగ్గారావు, అర్చ కులు లు పాల్గొ న్నారు.